నేటి దినపత్రిక
# సూర్య
శనివారం 10
ఫిబ్రవరి 2024
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు


## రాజకీయ ప్రయోజనాల కోసమే
# సోమిరెడ్డి ఆరోపణలు

**- వ్యవసాయ శాఖ.మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి**



**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్) :** రాజకీయ ప్రయోజనాల కోసమే సోమిరెడ్డి ఆరోపణలు చేస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం మాట్లాడుతూ కృష్ణపట్నం కంటైనర్ టెర్మినల్ తరలిపోతోందని ప్రచారం జరుగుతోందని కంటైనర్ టెర్మినల్ కు చెందిన ఉద్యోగుల నుంచి తనకు వినతి పత్రం అందగానే వెంటనే స్పందించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లేమన్నారు. కంటైనర్ టెర్మినల్ తరలిపోదని పోర్టు యాజమాన్యం కూడా హామీ ఇచ్చిన సంగతిని గుర్తు చేశారు. సోమిరెడ్డి సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేయడని దండుకోవడమే ఆయన పని అని ధ్వజమెత్తారు. సోమిరెడ్డి చెప్పినవి నమ్మి అఖిలపక్షం నేతలు ముందుకు వెళ్లడం మంచిది కాదన్నారు. సోమిరెడ్డి అందరిని బ్లాక్ మెయిల్ చేయడం వారి దగ్గర నుంచి ప్యాకేజీల దండుకోవటం పరిపాటిగా మారిందని ధ్వజమెత్తారు. కోర్టులో జరిగిన దొంగతనం సంఘటనకు సంబంధించి సిబిఐ తనకు క్లీన్ చిట్ ఇచ్చిందని సోమిరెడ్డికి ప్రతి విషయంలో రాజకీయం చేయడమే పనిగా మారిందన్నారు.

మిగతా 2లో

## ధైర్యంగా ఎదుర్కోలేకనే...
# దొంగ సోదాలు

- భయబ్రాంతులకు గురి చేయాలనే ప్రయత్నం - సోదాల కోసం వచ్చిన వారు నారాయణ ఇంట్లో తలుపులు, బీరువాలు పగలగొట్టడం ఏంటీ?
- నారాయణ సంస్థల పేరు దెబ్బతీయాలనే నెపంతోనే సోదాలు
- ఇంకా రెట్టించిన ఉత్సాహంతో ముందుకెళ్తాం - ఆల్ ఇండియాలో అగ్రగామిగా నిలిచిన నారాయణ సంస్థలు - నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి






**నెల్లూరు,మేజర్‌న్యూస్:** నారాయణ సంస్థలను దెబ్బతీయాలని, రాజకీయంగా నారాయణను ఎదుర్కోలేక దుశ్చర్యలకు పాల్పడడం సిగ్గుచేటని నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం సాయంత్రం నెల్లూరులోని నారాయణ నివాసం వద్ద నుంచి ఆయన మీడియాతో మాట్లాడారు. నారాయణ సంస్థల్లో అనుమతి లేని ఫార్మసీ డ్రగ్స్ వినియోగిస్తున్నారనే నెపంతో ఫార్మసీ డ్రగ్స్ కంట్రోలర్ డైరెక్టర్లు టి.వెంకటకృష్ణ, వాకాటి సుబ్రమణ్యం ఆధ్వర్యంలో సోదాలు చేశారన్నారు. కేవలం నారాయణ సంస్థలకు చెడ్డ తేవాలనే ఇలా చేస్తున్నారని ఆగ్రహించారు. సోదాలు చేసేందుకు వచ్చిన వారు నారాయణ హాస్పిటల్‌తో పరిశీలించి రిపోర్ట్ ఇవ్వాల్సిందిపోయి... నారాయణ నివాసంలో సైతం అక్రమంగా సోదాలు చేయడం సరికాదన్నారు. సోదాల నెపంతో నివాసంలోని తలుపులు, బీరువాలు పగలగొట్టే

మిగతా 2లో

## నులిపురుగుల నివారణ
# మాత్రలు తప్పనిసరి

**- కలెక్టర్ హరినారాయణన్**



**నెల్లూరు, కలెక్టరేట్ ( మేజర్ న్యూస్) :** చిన్నారులు, కిశోర బాలల మెరుగైన ఆరోగ్యం కోసం ఆల్బెండజోల్ నులిపురుగుల మాత్రను తప్పనిసరిగా తీసుకోవాలని కలెక్టర్ హరినారాయణన్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా నెల్లూరు పొదలకూరు రోడ్ లోని జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్లో విద్యార్థినులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేసిన కలెక్టర్, నులిపురుగుల వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలను, మాత్రల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో

# మాస్టర్ ట్రైనర్స్‌కు శిక్షణ ఇవ్వాలి

**...నోడల్ అధికారి ఎన్. బాపిరెడ్డి**




**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్) :** జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి మాస్టర్ ట్రైనర్స్ అందరూ ప్రిసైడింగ్ ,పోలింగ్ అధికారులకు మంచి శిక్షణ ఇవ్వాలని ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి ఎన్. బాపిరెడ్డి చెప్పారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో ఎన్నికల నోడల్ అధికారులకు ఎన్నికల ప్రవర్తన నియమావళి,

మిగతా 2లో

## తెలుగు ప్రజలు ఎక్కడ ఉన్న
# సంతోషంగా ఉండాలి

- సంస్కృతి , సంప్రదాయాలను కాపాడుకోవాలి
- తెలంగాణ రాష్ట్ర మంత్రి సతీమణి పొన్నం మంజులకు ఘన స్వాగతం



**నెల్లూరు ,మేజర్ న్యూస్ :** ప్రపంచంలో తెలుగు ప్రజలు ఎక్కడ ఉన్న అందరూ కలిసి సుఖ సంతోషాలతో జీవించాలని తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి

మిగతా 2లో

# నారాయణ మెడికల్ క్యాంపు కార్యాలయంలో "డిఆర్ ఐ" సోదాలు

- నారాయణ సతీమణిని ప్రశ్నించిన అధికారులు
- భారీగా మోహరించిన పోలీస్ దళాలు
- పెద్ద సంఖ్యలో టిడిపి కార్యకర్తల ఆందోళన

2



# నారాయణ మెడికల్ క్యాంపు కార్యాలయంలో "డిఆర్ ఐ" సోదాలు





**నెల్లూరు ,మేజర్ న్యూస్ :** ఎన్నికల సమీపిస్తున్న వేళ మాజీ మంత్రి పొంగూరు నారాయణ మెడికల్ క్యాంపు కార్యాలయంలో డైరెక్టర్ ఆఫ్ రెవెన్యూ అండ్ ఇంటెలిజెన్స్( డి ఆర్ ఐ) సోదాలు నిర్వహించడం సంచలనంగా మారింది. శుక్రవారం సాయంత్రం పెద్ద సంఖ్యలో అధికారులు సోదాలు దాడులు నిర్వహించారు. మెడికల్ కాలేజీలోని డ్రగ్స్ స్టోర్స్, మెడికల్ సూపర్నెంట్ కార్యాలయం, సీఈఓ కార్యాలయాల్లో తనిఖీలు నిర్వహించారు. క్యాంప్ కార్యాలయంలోనే నారాయణ నివాసం కావడంతో ఆయన సతీమణి రమాదేవిని అధికారులు ప్రశ్నించారు.
దీంతో సమాచారం అందుకున్న టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అక్కడ చేరుకున్నారు. ఇది ముమ్మాటికీ అధికార పార్టీ కుట్ర అని ఆందోళన చేశారు. ఎన్నికల సమయంలో ఇలాంటి దుశ్చర్యలు చేయడం దారుణమన్నారు. మున్ముందు ఇలాంటివి వైకాపా ప్రభుత్వం అనేకం చేసేందుకు కుట్ర జరుగుతుందని ఆరోపించారు. ఇలాంటి వాటిని సమర్థవంతంగా ఎదుర్కొంటామని నాయకులు హెచ్చరించారు.

**– గోప్యంగా తనిఖీలు**

నారాయణ క్యాంపు కార్యాలయంలో భారీగా డబ్బులు ఉన్నాయని భావించి సోదాలు నిర్వహించినట్లు తెలుస్తోంది. అయితే ఈ సోదాలు గోప్యంగా జరగడంతో సమాచారం బయటకు రాలేదు. ఇదిలా ఉంటే నగదు కోసమా లేక ఇతర కేసుల్లో విచారణ నిమిత్తం వచ్చారా అన్నది కూడా స్పష్టం కాలేదు. మొత్తం మీద నారాయణపై దాడులు చర్చనీయాంశంగా మారాయి.

## కల్మషం లేని నిజాయితీగల ధైర్యవంతులు మత్స్యకారులు: కావ్య కృష్ణారెడ్డి.

**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో శుక్రవారం బోగోలు మండలం పాత బంగారుపాలెం, అల్లి చర్ల ,పాత కర్లపాలెం గ్రామాలకు చెందిన మత్స్యకారులు అధిక సంఖ్యలో కావలి తెలుగుదేశం పార్టీ నాయకులు, పారిశ్రామికవేత్త కావ్య కృష్ణారెడ్డిని కలిసి అభినందనలు తెలపడానికి వచ్చిన మత్స్యకారులను ఉద్దేశించి మాట్లాడారు. మత్స్యకారులతో బంధుత్వం, ప్రేమ, అనురాగం, ఆప్యాయత జువ్వల గ్రామం నుండి మొదలైందని తెలిపారు. మత్స్యకారులు కల్మషం లేని నిజాయితీపరులని అన్నారు. చంద్రబాబు ప్రభుత్వం లో ఫిషింగ్ హార్బర్ ను సకల అధునాతన వసతులతో అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. యువతకు ఉపాధి కల్పించడానికి చంద్రబాబు హార్బర్ను శంకుస్థాపన చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడుని. కావలి ఎమ్మెల్యేగా నన్ను మీరు



ఆశీర్వదించి గెలిపించమని కోరారు. తనకి అభినందనలు తెలపడానికి వచ్చిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## ప్రభుత్వం మాకు కేటాయించిన ఇళ్ల స్థలాలను మాకు ఇప్పించండి

**కోట,మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా కోట మండల పరిధిలోని గూడలి పంచాయతీలో నివాసం ఉంటున్న ఎస్సీ ,ఎస్టీలకు ప్రభుత్వం కేటాయించిన ఇళ్ల స్థలాలను వారికి ఇప్పించాలని గూడలి గ్రామ సర్పంచ్ పల్లె మల్లు విజయ సారధి రెడ్డి శుక్రవారం తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పల్లె మల్లు విజయ సారధి రెడ్డి మాట్లాడుతూ గూడలి పంచాయితీ భీమేశ్వర స్వామి కొండకింద సర్వే నంబర్ 400 లో 82 ఎస్సీ ,ఎస్టీల కుటుంబాల వారికి ప్రభుత్వం వారు ఇళ్ల పట్టాలను ఇచ్చి ఉన్నారన్నారు. అప్పట్లో అక్కడ నివాసాలు ఏర్పాటు చేసుకోవడానికి దారి సరిగా లేకపోవడంతో ప్రభుత్వం మాకు ఇచ్చిన స్థలాలలో హద్దులు వేసుకొని వచ్చామన్నారు. తర్వాత కొంతమంది దౌర్జన్యంగా మా పట్టా స్థలాలలోప్రవేశించిఆక్రమించారన్నారు. తమరు విచారించి ప్రభుత్వం మాకు కేటాయించిన ఇంటి స్థలాలను మాకు ఇప్పించగలరని కోరుతున్నామన్నారు.



అదేవిధంగా మా గ్రామంలో సుమారు 100 గిరిజన కుటుంబాలు నివాసం ఉంటున్నారని ఒక్కొక్క ఇంటిలో మూడు కుటుంబాలు జీవనం సాగిస్తున్నారని ..వారి నివాసానికి పక్కనే సర్వేనెంబర్399లో 5-17 సెంట్లు ప్రభుత్వ భూమి ఉన్నట్లు అనేక పర్యాయాలు మేము అర్జీలు ఇచ్చిన తర్వాత ప్రభుత్వంసర్వే చేసి ప్రభుత్వ భూమిగా గుర్తించారాన్నారు.మాఇబ్బందులను గుర్తించి త్వరితగతిన మా గిరిజన కుటుంబాలకు ఇంటి నివేశ స్థలాలు మంజూరు చేయగలరని ప్రార్థిస్తున్నామనిగ్రామస్తులు,సర్పంచ్ పల్లె మల్లు విజయ సారధి రెడ్డి తెలిపారు.

## సంఘటితం అవుతుంది జనసేన

**నెల్లూరు మేజర్ న్యూస్** ప్రజా ప్రభుత్వం స్థాపించేందుకు విజయకేతనం ఎగరవేసేందుకు నెల్లూరు సిటీ 54 డివిజన్ భగత్ సింగ్ కాలనీ నుంచి వీరమహిళా నాయకురాలు హసీనా ఆధ్వర్యం లో దాదాపుగా 150 మంది జనసేన పార్టీలో చేరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు నిర్మించిన టిట్కో ఇళ్లను ఇప్పటికీ ఇవ్వడకపోవడంపై ప్రశ్నిస్తూ రేపటి రోజున ఇక్కడికి వస్తున్న జనసేన నాయకులకు మద్దతు ఇవ్వండి గళం వినిపించండి ప్రజల పక్షాన పక్షాన నిలబడడానికి ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి గత మూడు నెలలుగా మైండ్ గేమ్స్ ఆడిన వైసీపీ నాయకులు నెల్లూరు నగరం అనిల్ అన్నకి సిటీ టికెట్ అని చెప్పి ఐదు లక్షల బెట్టు కట్టిన జామకాయ కూడా కనిపించడం లేదని బయట సమాచారం ఈ వైసీపీ ప్రభుత్వాన్ని నమ్మే పరిస్థితి లేదు నెల్లూరు జిల్లాలో వైఎస్ఆర్సిపి పార్టీ ఖాళీ అవుతుంది వైఎస్ఆర్సిపి పార్టీ నుంచి నెల్లూరు సిటీలో ఎవరు పోటీ చేస్తున్నారో ఇంకా ఎవరికి అర్థం కాని పరిస్థితి పవన్ కళ్యాణ్ చేస్తున్న కార్యక్రమాల తో ఎంతో ప్రజాదరణ జనసేన పార్టీ మద్దతు చేరింది జరగనున్న ఎన్నికల్లో జనసేన తెలుగుదేశం పార్టీలు కలిసి ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించబోతున్నాయి ప్రజా శ్రేయస్సు కోసం అడుగులు పడనున్నాయి అని తెలిపారు ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు షేక్ జానీ బాషా, జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,54వ డివిజన్ జనసేన నాయకులు హసీనా,వినోద్,కుక్క ప్రభాకర్ సురేష్ శ్రీనివాసులు జనసేన నాయకులు సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, ఏటూరి రవికుమార్, కాపు సంక్షేమ సేన జిల్లా అధ్యక్షుడు సుధా మాధవ్, వీర మహిళా నాయకురాలు హసీనా కృష్ణవేణి ప్రసన్న సుభాషిని ప్రవల్లిక తదితరులు పాల్గొన్నారు.

## ధైర్యంగా ఎదుర్కోలేకనే...
# దొంగ సోదాలు

సంస్కృతి సరికాదని హితవుపలికారు. దేశవ్యాప్తంగా ఎంతో పేరుప్రఖ్యాతులు ఉన్న నారాయణ సంస్థలు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందాయని చెప్పారు. 600 స్కూల్స్, 400 కాలేజీలకు పైగా నారాయణ సంస్థలు ముందున్నాయని తెలిపారు. ఇటీవల విడుదలైన రిజల్ట్స్‌లో సైతం నారాయణ సంస్థలే అగ్రగామిగా నిలిచాయన్నారు. అయితే నెల్లూరులో నారాయణ రానున్న ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని ఈ విధంగా సోదాల పేరుతో భయభ్రాంతులకు గురి చేయాలనుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. సోదాల పేరుతో ఫార్మసీ డ్రగ్స్ కంట్రోల్ డైరెక్టర్లతో పాటు ఒక డీఎస్పీ, ఆరుగురు సీఐలు, 8 మంది ఎస్సైలు, దాదాపు 200 మందికి పైగా కానిస్టేబుల్స్ సోదాల నెపంతో ఇలా చేయడం సరికాదన్నారు. అయితే సోదాల పేరుతో ఇలా చేయడం ఇదేమీ తొలిసారి కాదని... గతంలో పలుమార్లు ఇలానే చేసి ఉన్నారని, అయితే వారికేమీ ఫలితం లేకపోయిందని చెప్పారు. కానీ ఎందుకు సోదాలు చేస్తున్నారని అడిగితే ఫార్మసీ డ్రగ్స్ కంట్రోల్ డైరెక్టర్లు నీళ్లు నలమలడేమీటని ప్రశ్నించారు. ఇకనైనా ఇలాంటి చర్యలు మానుకొని నారాయణను ధైర్యంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని పలువురికి నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి చురకలంటించారు.

## నులిపురుగుల నివారణ మాత్రలు తప్పనిసరి

రక్తహీనత నివారణ, బరువు తగ్గడం, కడుపునొప్పి, వికారం, వాంతులు, విరోచనాలు వంటి ఆరోగ్య సమస్యల నివారణకు ఆల్బెండజోల్ నులిపురుగుల మాత్రలను తప్పనిసరిగా తీసుకునేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈనెల 16న మరొకసారి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మాత్రలు వినియోగించాలన్నారు.ఒకటి నుంచి రెండేళ్లలోపు చిన్నారులకు సగం టాబ్లెట్, 2-19 మధ్య వయసుగల వారికి ఒక మాత్ర అందించాలన్నారు. మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత మాత్రను నమిలి చప్పరించేలా విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి పెంచలయ్య, సమగ్ర శిక్ష ఎపిసి ఉషారాణి, హెచ్ఎం జ్యోతిర్మయి, డిప్యూటీ డిఇఓ లక్ష్మీ ప్రసన్న, డాక్టర్ సుధీర్, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, దీపకళ, జయశ్రీ, విజయ తదితరులు పాల్గొన్నారు.

## మాస్టర్ ట్రైనర్స్‌కు శిక్షణ ఇవ్వాలి

ఎన్నికల వ్యయం తదితర అంశాలపై రెండవ రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి మాట్లాడుతూ ఎన్నికలు సక్రమంగా నిర్వహించడానికి ఎన్నికల ప్రవర్తన నియమావళిని గురించి పూర్తి స్థాయిలో తెలుసుకోవాలన్నారు. రాజకీయ పార్టీలు ఎన్నికల్లో ఖర్చు చేసే ప్రతి రూపాయి నమోదు చేయాలని చెప్పారు. ఎన్నికల శిక్షణ తీసుకున్న మాస్టర్ ట్రైనర్లు క్రింద స్థాయి అధికారులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ఎన్నిల్లో రాజకీయ పార్టీలు చేసే ఖర్చుల వివరాలు నమోదు గురించి జిల్లా సహకార శాఖ అధికారి తిరుపతయ్య పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సి.ఇ.ఓ చిరంజీవి, జిల్లా సహకార శాఖ అధికారి ఎం.తిరుపతియ్య, నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజలు ఎక్కడ ఉన్న
# సంతోషంగా ఉండాలి

పొన్నం ప్రభాకర్ సతీమణి పొన్నం మంజుల ఆకాంక్షించారు. శుక్రవారం ఆమె నెల్లూరుకు వచ్చారు. ఈ సందర్భంగా పలు ఆలయాల్లో పూజలు నిర్వహించారు. సాయంత్రం స్థానిక బాలాజీ నగర్ లో నిర్వహించిన శ్రీ వెంకటేశ్వర స్వామి మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పొన్న మంజుల విలేకరులతో మాట్లాడారు. నెల్లూరు అంటే తనకెంతో ఇష్టమని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రం ఉన్నప్పుడు తన భర్త మంత్రిగా పని చేసిన సందర్భంలో అనేకమార్లు నెల్లూరుకు రావడం జరిగిందని ఆమె గుర్తు చేశారు. అప్పటినుండి నెల్లూరు తో తమకు ఎంతో అనుబంధం ఉందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం సంతోషంగా ఉందన్నాడు. రవాణా శాఖకు మంత్రిగా తన భర్త పనిచేయడం కూడా ఆనందాన్ని ఇస్తుందని ఆమె చెప్పారు. అలాగే బీసీల సంక్షేమానికి కృషి చేసేందుకు కూడా తన భర్తకు అవకాశం కల్పించడం పట్ల ఆమె తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాల తనిఖీ



**సీతారామపురం మేజర్ న్యూస్** పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు సంబంధించి పరీక్షా కేంద్రాలు అయినటువంటి సీతారాంపురం ఆదర్శ పాఠశాల ,సీతారామపురం జిల్లా పరిషత్ హై స్కూల్ ,సెంటర్లను మండల ఎంఈఓ ఎస్కే మస్తాన్వలి, మండల ఎంపీడీవో అబ్దుల్ కలాం ఆజాద్, శుక్రవారం నాడు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా స్థాయి అధికారుల ఆదేశాల మేరకు మార్చిలో జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ గాను, పరీక్షా కేంద్రాలలో సదుపాయాలు ఎలా ఉన్నాయి ,అవసరమైన గదులు, సామాగ్రి ని పరిశీలించామని, సీసీ కెమెరాలు సైతం ఉన్నాయా లేవా అన్న విషయాన్ని ధ్రువకరించి, వివరాలను జిల్లా స్థాయి అధికారులకు తెలియజేస్తామని తెలిపారు. ఎల్ఈడి స్క్రీన్ ద్వారా బోధన జరుగుతున్న డిజిటల్ క్లాస్ రూమ్ లను వారు పరిశీలించారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు, మంచి మార్కులు సాధించి, జిల్లా స్థాయిలో మండలానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఎస్ఎం రెహమాన్ , సిఆర్పి కులారి వెంకటేశ్వర్లుతదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఇళ్ల కాలనీ రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయండి-తహసిల్దార్జి



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** మండలంలో జరుగుతున్న జగనన్న ఇళ్ల కాలనీ రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని తహసిల్దార్ రవికుమార్ తెలిపారు.మండలంలోని అనుమసముద్రం గ్రామ సచివాలయంలో జరుగుతున్న జగనన్న కాలనీ ఇల్లు రిజిస్ట్రేషన్ ప్రక్రియను శుక్రవారం స్థానిక తాహసిల్దార్ రవికుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా సచివాలయంలో జరుగుతున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియను స్థానిక విఆర్ఓ రాఘవులు ను అడిగి తెలుసుకున్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్, డిజిటల్ అసిస్టెంట్ కు, సూచించారు.అలాగే రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఏమైనా సందేహాలు, లోపాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తాహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ బిలాల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

### ఉన్నతపాఠశాలలో బాలికలకు అవగాహన సదస్సు

**గూడూరు, మేజర్న్యూస్** డివిజన్ పరిధిలోని వల్లిపేడు ఉన్నత పాఠశాలలో బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శు క్రవారం ఉదయం ప్రధానోపాధ్యాయులు మధుకర్ ఆద్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మహిళా పోలీస్ శశి బాలికలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అకతాయిలు, ఇంటా, బయటా పోకిరీల నుంచి రక్షించుకునే విధానాలు తెలపారు. ఏదైనా విపత్కర పరిస్థితుల్లో ధైర్యంగా ఉంటూఎలా ఎదుర్కోవాలో సూచించారు. ఈ సమావేశంలో విద్యార్థులతోపాటు, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి సిబ్బంది, ఆశా వర్కర్ తదితరులు పాల్గొన్నారు.


# పదవ తరగతి పరీక్ష కేంద్రాల తనిఖీ





**సీతారామపురం మేజర్ న్యూస్** పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు సంబంధించి పరీక్షా కేంద్రాలు అయినటువంటి సీతారాంపురం ఆదర్శ పాఠశాల ,సీతారామపురం జిల్లా పరిషత్ హై స్కూల్ ,సెంటర్లను మండల ఎంఈఓ ఎస్కే మస్తాన్వలి, మండల ఎంపీడీవో అబ్దుల్ కలాం ఆజాద్, శుక్రవారం నాడు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా స్థాయి అధికారుల ఆదేశాల మేరకు మార్చిలో జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ గాను, పరీక్షా కేంద్రాలలో సదుపాయాలు ఎలా ఉన్నాయి ,అవసరమైన గదులు, సామాగ్రి ని పరిశీలించామని, సీసీ కెమెరాలు సైతం ఉన్నాయా లేవా అన్న విషయాన్ని ధ్రువకరించి, వివరాలను జిల్లా స్థాయి అధికారులకు తెలియజేస్తామని తెలిపారు. ఎల్ఈడి స్క్రీన్ ద్వారా బోధన జరుగుతున్న డిజిటల్ క్లాస్ రూమ్ లను వారు పరిశీలించారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు, మంచి మార్కులు సాధించి, జిల్లా స్థాయిలో మండలానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఎస్ఎం రెహమాన్ , సిఆర్పి కులారి వెంకటేశ్వర్లుతదితరులు పాల్గొన్నారు.


## ఏపీటీఎఫ్ కార్యాలయానికి కంప్యూటర్ అందజేసిన దాది బత్తిన



**వింజమూరు మేజర్ న్యూస్** ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ వింజమూరు ప్రాంతీయ కార్యాలయము కు స్థానిక గ్రామ నివాసైన దాదిబత్తిన అంకిరెడ్డి 8 వేల రూపాయలు విలువైన కంప్యూటర్ను బహుకరించారు.ఈ సందర్భంగా వింజమూరు మండల శాఖ ప్రధాన కార్యదర్శి పి కొండారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు మరియు పెన్షనర్లకు సర్వీస్ చేయుటకు అవసరమైనటువంటి కంప్యూటర్ను బహుకరించడం ద్వారా ఆన్లైన్లో సేవలను అందించుటకు సులభంగా ఉంటుందని, విస్తృతంగా సేవలు అందిస్తామని అన్నారు. ఈ సందర్భంగా అంకిరెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వై ఆర్ జె సి జూనియర్ కాలేజ్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ బొందల బలరామిరెడ్డి జిల్లా కౌన్సిలర్ మల్లికార్జున రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి నారాయణ ధర్మపురి, యమ్.శ్రీనివాసులరెడ్డి, ప్రసాద్, పోరుసు రామయ్య, అధ్యక్షులు మోహన్ రెడ్డి, బసిరెడ్డి, చిన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక కేంద్రాలను గుర్తించాలి



**- సమీక్షా సమావేశం**

**- ఆర్డీఓ**

**గూడూరు, మేజర్ న్యూస్** నియోజకవర్గం పరిధిలో సమస్యాత్మక కేంద్రాలతోపాటు అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూడాలని, ఆర్డీఓ కిరణ్కుమార్ సూచించారు. శుక్రవారం మద్యాహ్నం ఆర్డీఓ కార్యాలయంలో ఎన్నికల నిర్వహణపై సంబంధిత అధికారులు సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు అవకాశం ఇవ్వరాదని తెలిపారు. గంజాయి, అక్రమ మద్యం రవాణా జరుగుతున్నట్లు సమాచారం ఇస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని తెలిపారు. వివిధ రాష్ట్రాల నుండి అక్రమంగా మద్యం వస్తున్నట్లు, ఓటర్లకు మద్యం ఇచ్చి ప్రలోభాలకు గురి చేస్తున్నట్లు సమాచారం ఇస్తే వారిపై కూడా చట్ట పరమైన చర్యలు తీసుకొని ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కేసులు నమోదు చేస్తామని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో డీఎస్పీ రమేష్ తెలిపారు. గూడూరు ఆర్డీఓ %ఽ%ఎన్నికలు రిటర్నింగ్ అధికారి కిరణ్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గూడూరు నియోజకవర్గం పరిధిలో ఎన్నికలు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు,సెక్టార్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది అన్నారు. గూడూరు నియోజకవర్గం పరిధిలోఎన్నికల కోసం ఎంసిసి టీమ్స్, ఎస్ఎస్టి టీమ్స్ ను, వీడియో మానిటరింగ్ టీమ్ లను ఏర్పాటు చేయడం గురించి చర్చించడం జరిగింది అన్నారు. నియోజకవర్గం పరిధిలో 294 పోలింగ్ కేంద్రాలను 31సెక్టార్ లుగా విభజించి 31సెక్టార్ అధికారులను ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. 31మంది సెక్టార్ అధికారులు వారి పరిధిలోని పోలీస్ స్టేషన్లను సందర్శించి, పోలింగ్ కేంద్రాలలో సమస్యలు గురించి పోలీస్ స్టేషన్ అధికారులతో కలిసి పనిచేయాలని తెలిపారు. ఎన్నికలు అధికారులుఅందరూ ఎన్నికలు జరిగే పోలింగ్ కేంద్రాలలో చీకటిగా ఉండే గదులు లేకుండా, వెలుతురు వచ్చేలా, విద్యుత్ దీపాలు పరికరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. విశాలమైన గదులను మాత్రమే పోలింగ్ కేంద్రాలుగా ఉండేలా అధికారులు పర్యవేక్షణ చేయాలని, పోలింగ్ కేంద్రాలలో ఆడవాళ్లు, మగవారికి టాయిలెట్లు ఉండేలా సెక్టార్ అధికారులు చూడాలని తెలిపారు. ఒకవేళ ఏదయినా పోలింగ్ కేంద్రాలలో ఎటువంటి సమస్య అయినా అంటే తాగునీరు తలుపులు, కిటికీలు, టాయిలెట్ లలో ఏదయినా సమస్య ఉంటే వాటిని త్వరగా బాగుచేయించుకోవాలని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, సెక్టార్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఎన్నికల పోలింగ్ అధికారులు, అసిస్టెంట్ పోలింగ్ అధికారులతో సమన్వయం చేసుకొని, గ్రామాలలోని వివిధ పార్టీ ల నాయకులు, యువకులతో కలిసి ఎన్నికల పోలింగ్ కేంద్రాలను, బూత్ లెవల్ అధికారులను కలిసి ఎన్నికలలో తీసుకోవాల్సిన విధులను తెలియజేయాలన్నారు. బూత్ లెవల్ అధికారులు, పోలింగ్ కేంద్రాలలో సిబ్బందితో సమన్వయం చేసుకొని ఎన్నికలు సజావుగా జరిగేలా చూసి, ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలని ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, సెక్టార్ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, సెక్టార్ అధికారులు వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాలలోని ఓటర్ లు ప్రశాంతమైన వాతావరణం లో ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని తెలియజేసారు. ఎన్నికలలో పాల్గొనే అభ్యర్థులు చేసే ఖర్చులు గురించి, వాళ్ళు ఏర్పాటు చేసే షామియానా లు, మైక్ లు వాటికీ సంబందించిన పూర్తి వివరాలు సేకరించి, నివేదిక అందజేయాలనీ, వాల్యూం 2ను త్వరగా ఏర్పాటు చేసుకొని తొందరగా నివేదిక ఇస్తే, జిల్లా ఎన్నికలఅధికారికి అందజేస్తానని తెలిపారు.

## ఆత్మకూరులో పారిశుధ్యంపై దృష్టిసారించిన నూతన కమీషనర్



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో ఇటీవల నూతనంగా మున్సిపల్ కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన షేక్ ఫజులుల్లా పారిశుధ్యం, కుక్కల బెడదపై ప్రత్యేక దృష్టి సారించారు. గత రెండేళ్ళుగా పట్టణంలో బ్లీచింగ్ చల్లడం కానీ, మలాథియాన్ పిచికారీ చేయించడం కానీ జరగలేదు. ఫజులుల్లా బాధ్యతలు స్వీకరించిన మర్నాటినుండి పారిశుధ్యం మెరుగుకు, దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నారు. 5వవార్డులో స్పెషల్ డ్రైవ్ నిర్వహింపజేసి బ్లీచింగ్ చల్లించారు. ఆరోజునుండి అన్ని ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లించడం, మలాథియాన్ స్ప్రే చేయించడం సాగుతోంది. అందరూ హర్షాతిరేకం వ్యక్తం చేస్తున్నారు. ప్రజారోగ్యపరిరక్షణకు ఫజులుల్లా ప్రత్యేకంగా పట్టుదలగా దృష్టి సారించారని చెబుతున్నారు. దాంతోపాటు పట్టణంలో తీవ్రంగా ఉన్న కుక్కల బెడదను కూడా నివారించేలా వాటిని పట్టించసాగారు. కమీషనర్ శ్రద్ధ, పట్టుదలను అందరూ కొనియాడుతున్నారు.

## నులిపురుగుల మాత్రలు తప్పక వేసుకోవాలి





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** నులిపురుగుల వలన అనారోగ్యానికి గురవుతారని, వాటి నివారణకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ఆల్‌బెండాజోల్ మాత్రలు సరఫరా చేస్తుందని, 19సంవత్సరాలలోపు వారంతా ఈ మాత్రలు తప్పకుండా వేసుకోవాలని పలువురు ఆత్మకూరు అర్బన్‌హెల్త్‌సెంటర్ వైద్యాధికారిణి డాక్టర్ అస్మా, స్థానిక ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత కోరారు. జాతీయ నులిపురుగల నివారణా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆత్మకూరు పట్టణంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆల్‌బెండాజోల్ మాత్రలను చిన్నారులకు మింగించే కార్యక్రమం నిర్వహించారు. కడుపులో నులిపురుగులు చేరితే కడుపునొప్పిరావడం, వ్యాధినిరోధకతను బలహీనపరచడం, బ్యాక్టీరియా చేరడం తదితర అనర్ధాలు, అనారోగ్య పరిణామాలు ఏర్పడతాయని వారు పేర్కొన్నారు. అందువలన ప్రభుత్వం నులిపురుగల నివారణకు ఏడాదికి రెండు దపాలుగా ఆల్‌బెండాజోల్ మాత్రలను సరఫరా చేస్తుండగా వైద్యఆరోగ్యసిబ్బంది, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు సమిష్టిగా అన్ని ప్రభుత్వ,ప్రవేటు విద్యాసంస్థల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో 1నుండి2సంవత్సరాలలోపు వారికి అర్ధమాత్ర, 2నుండి19సంవత్సరాలలోను వారికి ఒక మాత్ర వంతున నేరుగా మ్రింగిస్తారని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు అర్బన్‌హెల్త్‌సెంటర్ వైద్యాధికారిణి డాక్టర్ షేక్ ఆస్మా, ఆత్మకూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు ఏసిడిపివో సునీలతలు ఈకార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, వైద్య,ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధికి చిరునామా జగనన్నపాలన -ఎమ్మెల్యే "మేకపాటి"





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి చిరునామా జగనన్న ప్రభుత్వమని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం విజయీభవయాత్రలో భాగంగా విక్రమ్‌రెడ్డి మండలంలోని వెన్నవాడలో పర్యటించారు. ఆయనకు నాయకులు, ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు.తొలుత నెల్లూరు-ముంబాయి జాతీయరహదారినుండి వెన్నవాడవరకు నిర్మించిన రోడ్డును ఆయన ప్రారంభించారు. నూతనంగా నిర్మించిన గ్రామంలో ఆర్‌బికె భవనాన్ని, సచివాలయ భవనాన్ని, విలేజ్‌హెల్త్‌క్లినిక్‌ను, మిల్క్‌చిల్లింగ్‌సెంటర్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని అన్ని ప్రాంతాల్లో పార్టీకి చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి పర్యటించారు. అందరికీ అభివాదం చేస్తూ ఏదేని సమస్యలు గురించి చెబితే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తూ పర్యటించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ వెన్నవాడ సంక్షేమాభివృద్ధికి ప్రభుత్వం 7.09కోట్లు కేటాయించి పలు అభివృద్ధి, మౌళికవసతుల కార్యక్రమాలను నిర్వహించారని, 185మంది రెవిన్యూ సమస్యలు పరిష్కారమయ్యాయని, ఇచ్చిన మాటకు కట్టుబడే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని, ప్రజలందరూ మళ్ళీ ఆశీర్వదించి రాష్ట్రంలో 175కు175 స్థానాల్లో వైసిపి అభ్యర్ధులను గెలిపించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు మండలాధ్యక్షుడు , జిల్లా మండలాధ్యక్షుల సంఘ అధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, మండల మాజీ జెడ్పిటిసి మెంబర్, ఆత్మకూరు మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, మండల జెసిఎస్ కన్వీనర్ వల్లభనేని రాజేంద్రనాయుడు, ఆత్మకూరు మండల ఉపాధ్యక్షురాలు కంభంశెట్టి ప్రమీల, గ్రామ సర్పంచ్ జగన్నాధం లక్ష్మమ్మ, పడకండ్ల సర్పంచ్ మాముడూరు నరశింహులు, కోలగట్ల మాజీ సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, వైసిపి నాయకులు డాక్టర్ ప్రణీత్, ముజీబుల్లా, జగన్నాధం నరశింహులు, ప్రసాద్, డి.రాజగోపాల్, ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## 2020లో పూర్తియిన రోడ్డును ప్రారంభించడం హాస్యాస్పదం

### -టిడిపి అధ్యక్షుడు "చౌదరి"

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** మండలంలోని వెన్నవాడ గ్రామానికి గతంలో ఎప్పుడో పనులుజరిగిన రోడ్డును తాజాగా ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ప్రారంభించడం హాస్యాస్పదంగా ఉందని ఆత్మకూరు మండల తెలుగుదేశం అధ్యక్షుడు సుంకర పెంచలచౌదరి విమర్శించారు. శుక్రవారం డిసిపల్లివద్ద నెల్లూరు-ముంబాయి జాతీయ రహదారినుండి ఆత్మకూరు మండలం వెన్నవాడవరకు గతంలో నిర్మించిన రోడ్డును ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ప్రారంభించారు. దాంతో చౌదరి మాట్లాడుతూ 2018 డిసెంబర్‌లో మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఈరోడ్డుకు పిఆర్



డిపార్ట్‌మెంట్ ప్యాకేజిద్వారా 291.40లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించారన్నారు. 2020నాటికే ఈపనులు పూర్తయ్యాయని చౌదరి వివరించారు. ఆ రోడ్డును ఇపుడు ఎమ్మెల్యే ప్రారంభించడమేమిటని చౌదరి ప్రశ్నించారు.

# జాగ్రత్తలతో ప్రమాదాలు నివారించాలి

### -రోడ్డు నియమావళిని పాటించాలి

### -ఎంవిఐ రాములు

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** రహదారి భద్రత సమిష్టి బాధ్యతగా భావించాలని, ప్రమాదరహిత సమాజం అందరి లక్ష్యం కావాలని, ట్రాఫిక్ నియమాలను అందరూ తప్పక పాటించాలని తగు జాగ్రత్తలతోనే ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని ఆత్మకూరు మోటర్‌వెహికల్ ఇన్స్‌పెక్టర్ ఎం.రాములు పేర్కొన్నారు. రోడ్డు భద్రతా4మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆయన స్థానిక ప్రభుత్వ జూనియర్‌కాలేజిలో, ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహనా సదస్సులో ఎంవిఐ రాములు మాట్లాడుతూ ప్రతిఏటా రహదారి భద్రతావారోత్సవాలు నిర్వహించడం తెల్సిందేనని ఆయన పేర్కొన్నారు. ప్రమాదాలు పెరుగుతుండడంతో ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవడంతోపాటు ప్రత్యేకసదస్సులు నిర్వహిస్తూ అందరికీ అవగాహన కల్పిస్తున్నామన్నారు. వాహనాలు నడిపేవారు తగు జాగ్రత్తలు, రోడ్డు నిబంధనలు పాటించితే చాలావరకు ప్రమాదాలు నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు. రోడ్డును వినియోగించుకునే ప్రతిఒక్కరూ రోడ్డుభద్రత పాటించాలని, అయితే వాహనాలను నడిపేవారు మరింతగా జాగ్రత్తలు పాటించాలని ఎంవిఐ పేర్కొన్నారు. మానసికప్రశాంతతో వాహనాలను నడపాలని, మద్యం సేవించి నడపరాదని, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ నడపరాదని, మద్యంసేవించి వాహనాలు నడుపరాదని, రోడ్డు నిబంధనలు తప్పక పాటించాలని, మితిమీరిన వేగం తగదని, ఓవర్‌లోడింగ్ కూడా ప్రమాదకరమేనని ఆయన పేర్కొంటూ అందరూ ఈ సూచనలు పాటించాలని, మాసోత్సవాల స్ఫూర్తితో ప్రమాదాలను నివారించేందుకు తమవంతుగా కృషిచేయాలని ఆయన కోరారు. విద్యార్థులు కూడా తగిన



జాగ్రత్తలతో వాహనాలను నడపాలని ఆయన సూచించారు. జాగ్రత్తగా డ్రైవింగ్‌చేసి అందరూ సురక్షితంగా గమ్యం చేరుకునే లక్ష్యంగా వ్యవహరించాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్సులేనివారు డ్రైవింగ్ చేయరాదని, ముందువెళ్ళే వాహనాలను ఓవర్‌టేక్‌చేయాలన్న యోచనను విరమించుకోవాలని ఆయన కోరారు. రోడ్లపరిస్థితికనుగుణంగా వాహనాలను నడపాలని, మితిమీరిన వేగం అనర్ధదాయకమని, ఈ అవగాహనాసదస్సుల ద్వారా మరింతజాగ్రత్తలు పాటించి ఈకార్యక్రమానికి సార్ధకతచేకూర్చాలని రాములు కోరారు. ఈకార్యక్రమంలో స్థానిక ఆర్టీసీ డిపోమేనేజర్ కరిమున్నీసాబేగమ్,కాలేజి ప్రిన్సిపాల్, ప్రధానోపాధ్యాయిని అనంతలక్ష్మిపలువురు అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతిలో సీజీహెచ్‌ఎస్ చిరకాల స్వప్నాన్ని సాకారం చేసినందుకు కేంద్రమంత్రికి ధన్యవాదాలు తెలియజేసిన తిరుపతి ఎంపీ గురుమూర్తి.



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్**తిరుపతిలో సీజీహెచ్ఎస్ వెల్నెస్ సెంటర్ ఏర్పాటు కోసం పలుమార్లు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకారంతో కేంద్ర మంత్రి వర్యులని, సదరు శాఖల అధికారులని కలిసినా తిరుపతి ఎంపీ గురుమూర్తి ఎట్టకేలకు తిరుపతిలో వెల్నెస్ సెంటర్ ఏర్పాటు కోసం ఉత్తర్వులు తీసుకు రావడంలో సఫలీకృతులు అయ్యారు. కాగా నేడు కేంద్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖా మాత్యులు డా.మన్సుక్ మాండవీయని కలిసి ధన్యవాదాలు తెలియజేశారు.

## అక్రమంగా అరెస్టు చేసిన 'ఆశా' వర్కర్లను విడుదల చేయాలి-సి.ఐ.టి.యు డిమాండ్:



**నాయుడుపేట (మేజర్ న్యూస్):**తిరుపతి జిల్లా నాయుడుపేట లో శుక్రవారం రాష్ట్ర కమిటి ఇచ్చిన పిలుపుమేరకు ఆశ వర్కర్ల సమస్యలపై చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఆశా వర్కర్లను సి.ఐ.టి.యు నాయకుల ను అన్యాయంగా అక్రమంగా పోలీసులు అరెస్టులు, నిర్బంధాన్ని, అక్రమంగా అరెస్టు చేసిన, "ఆశా వర్కర్ల నాయకులను వెంటనే విడుదల చేయాలని", ప్రభుత్వం మొండి వైఖరిని నిరసిస్తూ తిరుపతి జిల్లా నాయుడుపేట లోని తాసిల్దార్ వారి కార్యాలయం ముందు ఆశా వర్కర్లు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఆశా వర్కర్స్ కు కనీస వేతనం చెల్లించాలని, కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ ని ఆశాలుగా మార్పు చేయాలని, ప్రభుత్వ సెలవులు,మెడికల్ లీవు వేతనంతో కూడిన వెటర్నిటీ లీవ్ అమలు చేయాలని, సంబంధం లేనీ పనులు చేయించరాదని, నాణ్యమైన ఫోన్లు ఇవ్వాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ పది లక్షల రూపాయలు కల్పించాలని, (ఏ కారణంతో మరణించిన) వారికి మట్టి ఖర్చులు అమలు చేయాలని, రిటైర్మెంట్స్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని, 62 సంవత్సరాలు రిటైర్మెంట్ జీ.ఒ.ను వర్తింపజేయాలని, రిటైర్మెంట్ అయిన వారు మరియు మరణించిన కుటుంబాలలో అర్హులైన వారిని ఆశాలుగా తీసుకోవాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు చేయాలని, కోవిడ్ కాలంలో (2020 మార్చి నుండి) మరణించిన ఆశాలకు 10 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, రూరల్ లో 1000-1200, పట్టణాలు 2000-2500 జనాభా కు, ఒకరు చొప్పున నియమిం చాలని, ఖాళీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని, నియామకాలు ప్రభుత్వం చేపట్టాలేని, రాజకీయ జోక్యం తొలగించాలని, ఆశాలకు ఏ.ఎన్.ఎం. ట్రైనింగ్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆశా వర్కర్ల సంఘ కోశాధికారి వి సుజాత, ఆదిలక్ష్మి, అప్పాన, లక్ష్మి, రోజా మొదలగువారు పాల్గొన్నారు.

# చిన్నారుల మెరుగైన ఆరోగ్యం కోసం నులిపురుగుల నివారణ మాత్రలు





## -కలెక్టర్ హరినారాయణన్

**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** చిన్నారులు, కిశోర బాలల మెరుగైన ఆరోగ్యం కోసం ఆల్బెండజోల్ నులిపురుగుల మాత్రను తప్పనిసరిగా తీసుకోవాలని కలెక్టర్ హరినారాయణన్ పేర్కొన్నారు. శుక్రవారం జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా నెల్లూరు పొదలకూరు రోడ్ లోని జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్లో విద్యార్థినులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేసిన కలెక్టర్, నులిపురుగుల వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలను,మాత్రల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో రక్తహీనత నివారణ,బరువు తగ్గడం,కడుపునొప్పి,వికారం, వాంతులు, విరోచనాలు వంటి ఆరోగ్య సమస్యల నివారణకు ఆల్బెండజోల్ నులిపురుగుల మాత్రలను తప్పనిసరిగా తీసుకునేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈనెల 16న మరొకసారి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని,ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మాత్రలు వినియోగించాలన్నారు. ఒకటి నుంచి రెండేళ్లలోపు చిన్నారులకు సగం టాబ్లెట్, 2-19 మధ్య వయసుగల వారికి ఒక మాత్ర అందించాలన్నారు. మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత మాత్రను నమిలి చప్పరించేలా విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం. పెంచలయ్య,సమగ్ర శిక్ష ఎపిసి ఉషారాణి,హెచ్ఎం జ్యోతిర్మయి, డిప్యూటీ డిఇఓ లక్ష్మీ ప్రసన్న,డాక్టర్ సుధీర్,ఉపాధ్యాయులు శ్రీనివాసులు,దీపకళ,జయశ్రీ, విజయ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబును ఆదరించండి. అందుబాటులో ఉంటాం, అభివృద్ధి చేస్తాం:గణపర్తి కిషోర్ నాయుడు.

**అణగారిన సామాజిక వర్గాల అభ్యున్నతి తెలుగుదేశంతోనే సాధ్యం.**

**రాష్ట్రాన్ని అన్ని విధాల అభాసుపాలు చేసిన జగన్ మాయ మాటలు నమ్మకండి.**

**మొలకలపూడిలో ఇంటింటి తెలుగుదేశం,బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ.**



**చిట్టమూరు మేజర్ న్యూస్** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని ఆదరించి,ఆశీర్వ దించాలని తెదేపా చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు కోరారు. శుక్రవారం చిట్టమూరు మండలం మొలకలపూడిలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వెదనపర్తి రాజగోపాల్ రెడ్డి,మండల యువత అధ్యక్షులు దొడ్డగ వెంకటరమణ, మండల ఎస్సీ సెల్ కార్యదర్శి సురేష్ స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి తెలుగుదేశం,బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీపై ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి,గూడూరు మాజీ శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు ఇంటింటికి సూపర్ సిక్స్ పథకాలపై ప్రచారం నిర్వహించి,కర పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే అందరికీ అందుబాటులో ఉండి,అభివృద్ధే అజెండాగా పనిచేస్తామన్నారు. అణగారిన సామాజిక వర్గాల అభ్యున్నతి తెలుగుదేశం పార్టీ, చంద్రబాబుతోనే సాధ్యమన్న ఆయన రాష్ట్రాన్ని అన్ని విధాల మోసం చేసిన జగన్మోహన్ రెడ్డి మాయమాటలు నమ్మొద్దన్నారు. నాడు పేదల అభివృద్ధి,సంక్షేమే ధ్యేయంగా పనిచేసిన తెలుగుదేశం సువర్ణ పాలన కావాలంటే 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రోజు రోజుకు ప్రజాస్పందన,ఆదరణ తోడవడంతో 10వ రోజు ఉత్సాహంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుంపర్ల చిన్నారావు,తిరుపతి పార్లమెంటరీ రైతు అధికార ప్రతినిధి మారంరెడ్డి జనార్ధన్ రెడ్డి, అరవపాలెం సర్పంచ్ నల్లారెడ్డి రాజేష్ రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు కాపులూరు చెంచు రామయ్య,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కల్లూరు మణి,ప్రధాన కార్యదర్శి ఉదయ్,నియోజక వర్గ బీసీ కార్యదర్శి సిహెచ్ మురళీధర్, గణపతి,కావలి సునీల్,హరిలతో పాటు నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తునపాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో పసుపులేటి సుధాకర్ నాయకత్వాన్ని బలపరచుకుందాం.

**అల్లూరు మేజర్ న్యూస్:** అల్లూరు పంచాయతీ కార్యకర్తల సమావేశం బూతు కన్వీనర్ల సమావేశం శుక్రవారం ఏర్పాటు చేశారు . ఈ సమావేశంలో సమన్వయకర్త ఎల్లుసాల్మన్ రాజు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో పసుపులేటి సుధాకర్ సతీమణి సుగుణమ్మ స్వతంత్ర అభ్యర్థిగా కావలి నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నారని అందరూ కలిసి ఐక్యమత్యంతో ఎన్నికల్లో విజయం సాధించే దిశగా



పసుపులేటి సుధాకర్ నాయకత్వంలో పనిచేయాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలన్నీ కలిసి అండగా ఉండాలని కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో సత్య వోలు శేషారెడ్డి .గుమ్మడి రాజేష్ బాబు. ఎల్లు సుబ్రహ్మణ్యం. కాకాను రంగయ్య. కావల మల్సీ. గిరిజన నాయకులు సుబ్బారావు తదితరు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం





**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండలంలో ని అంగన్వాడి సెంటర్స్, ప్రభుత్వం, ప్రైవేటు పాఠశాలల్లో ఉన్న విద్యార్థినీ, విద్యార్థులకు స్థానిక ప్రభుత్వ వైద్య అధికారులు, డాక్టర్, జ్యోతి రాణి, డాక్టర్, మంజులమ్మ, డాక్టర్,నాగ వినుత, డాక్టర్ సురేష్, ఆధ్వర్యంలో ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1 నుంచి 19 ఏళ్ల వయస్సు లోపు వారికి నులిపురుగులు నివారించడానికి ఈ మాత్రలు సహాయపడతాయని తెలిపారు. పిల్లల కడుపులో నులి పురుగులు వృద్ధి చెందితే పిల్లలు అనారోగ్యానికి గురవుతారన్నారు. 1 నుంచి 5 ఏళ్ల పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల వద్ద, 6-19 వయస్సు వారికి పాఠశాలల్లో ఆల్బెండజోల్ 400ఎంజీ మాత్రలు పంపిణీ చేసామన్నారు. రెండేళ్ల లోపు చిన్నారులకు సగం మాత్రను నీటిలో కలిపి తాగించామన్నారు. 2 నుంచి 19 సంవత్సరాల పిల్లలకు ఒక మాత్రను మింగించారు. ఈ మందులు పిల్లల్లో రక్తహీనతను నింత్రిస్తాయని, అలాగే నులిపురుగుల వ్యాప్తిని అరికడుతుందని తెలిపారు. అలాగే మన ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయకూడదని, భోజనానికి ముందు, మల విసర్జన అనంతరం చేతులను శుభ్రంగా కడుక్కోవాలని విద్యార్థులకు, ప్రభుత్వ వైద్యాధికారులు, సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎంలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను కలిసిన ... బండారు సత్యనారాయణ

**వింజమూరు మేజర్ న్యూస్** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో వింజమూరు మండల జనసేన అధ్యక్షులు బండారు సత్యనారాయణ మంగళవారం ఉదయగిరి నియోజకవర్గ సీనియర్ నాయకులు కాశిరెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలు చర్చకు వచ్చాయి. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఉదయగిరి నియోజకవర్గ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా సాగు త్రాగునీరు లేక ఈ ప్రాంతం ప్రజలు వలసలు వెళుతున్నారని తెలిపారు. టిడిపి జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోనికి రాగానే ఉదయగిరి పై ప్రత్యేక దృష్టి సాధిస్తామని పవన్ కళ్యాణ్ తెలిపినట్లు ఆయన తెలిపారు. ఉదయగిరి ప్రాంతం అన్న ఆ ప్రాంత ప్రజలన్న నాకు ప్రత్యేక అభిమానం ఉందని అన్నారు. అదేవిధంగా టిడిపి జనసేన పొత్తులో భాగంగా ఎవరికి టికెట్ వచ్చిన శక్తి వంచన లేకుండా కృషిచేసి విజయం సాధించాలన్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ అభివృద్ధికి చేసిన కృషిని బుక్ లెట్ రూపంలో అధ్యక్షుల వారికి చూపించారు. ఈ విధంగా చేయడం చాలా బాగుందని ప్రత్యేకంగా వీరిని పవన్



కళ్యాణ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి అల్లూరు రవీంద్ర సీతారాంపురం అధ్యక్షులు శ్రీనివాసులు ఉదయగిరి కన్వీనర్ సురేందర్ రెడ్డి వెలుగోటి సురేష్ తదితరులు ఉన్నారు.

## పేద అర్చకులు,పురోహితులకు స్వయంపాకం వితరణ.

**వాకాడు మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా వాకాడు మండలం బాలిరెడ్డిపాళెం గ్రామంలోని శ్రీ పట్టాభిరామాలయం కేంద్రంగా నడపబడుతున్న శ్రీ సీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో మాఘమాసం సందర్భంగా పర్చూరు మండలం పోతుకట్ల గ్రామంలో నాయుడు రాఘవరెడ్డి, మహాలక్ష్మమ్మ దంపతుల దాతృత్వంతో ముప్పై ఏడు మంది అర్చకులు,పురోహితులకు ఒక లక్ష ముప్పై వేల రూపాయల విలువ చేసే ఫలసరుకులు,కూరగాయలు,సంభావనలను బాపట్ల జిల్లా అర్చక సలహా మండలి సభ్యులు డాక్టర్ దీవి శ్రీనివాస్,సుగుణ దంపతులు, ముఖ్య అతిథులుగా పాల్గొన్న గ్రామ మాజీ సర్పంచ్ యర్రా శ్రీహరిరావు,పర్చూరు మండలం రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ నాగభైరు శ్రీనివాసరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ దీవి శ్రీనివాస్ మాట్లాడుతూ పర్చూరు,ఇంకొల్లు,పెదనందిపాడు, ప్రత్తిపాడు మండలాలలో ఆర్థికంగా వెనుకబడిన అర్చకులు,పురోహితులకు ప్రవాస భారతీయుల ఆర్థిక సౌజన్యంతో ఇటువంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. నాగభైరు శ్రీనివాసరావు మాట్లాడుతూ హైందవ సమాజంలో ప్రముఖ పాత్రను పోషించే అర్చకులు,పురోహితుల శ్రేయస్సును కాంక్షిస్తూ కార్యక్రమానికి సహకరించిన



దాతలకు,సంస్థ ప్రతినిధులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. విచ్చేసిన అర్చకులు,పురోహితులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో పద్మారావు,డాక్టర్ దీవి మురళీకృష్ణ,రఘు రామాచార్యులు,వాణి,శ్రీనివాస్, విజయ్,భారతి,అరుణ,సరోజిని,గోపి తదితరులు పాల్గొన్నారు.

## మన్నేటిని సన్మానిస్తున్న జనసేన నాయకులు

**వింజమూర్ మేజర్ న్యూస్** ఉదయగిరి నియోజకవర్గం మాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ %ు%మన ఫౌండేషన్ చైర్మన్ మన్నెటి వెంకట రెడ్డి ని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన జనసేన కలిగిరి మండల అధ్యక్షులు బండారు లక్ష్మీనారాయణ, వింజమూరు మండల జనసేన నాయకులు కమతం శ్రీను,పొన్నం నాగేశ్వరరావు కలిశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల కు టీడీపీ%ు%జనసేన ఉమ్మడి అభ్యర్థి గా నిలబడే ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లినేని వెంకట రామారావు గెలుపుకు జనసేన నాయకులు కృషి చేయాలని మన్నేటి జనసేన నాయకులను కోరారు. వైసీపీ అధికారం లోకి వచ్చినప్పటి నుంచి ఉదయగిరి నియోజకవర్గం లో ఎలాంటి అభివృద్ధి జరగలేదని మన్నేటి వెంకట రెడ్డి తెలిపారు. ఆగిన అభివృద్ధి జనసేన ,టీడీపీ కూటమి అభ్యర్థి వల్లనే సాధ్యమని ఆయన పేర్కొన్నారు. త్వరలో జరగాబోయే సార్వత్రిక ఎన్నికలలో టీడీపీ,జనసేన సత్తాను చాటాలని ఆయన



తెలియజేసారు. రాష్ట్రానికి తెలుగుదేశం ప్రభుత్వం ఆవసరమని అన్నారు ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు ఉన్నారు

### గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం పంపిణీ



**గూడూరు రూరల్ .మేజర్ న్యూస్** .గూడూరు ప్రభుత్వ ఆసుపత్రి జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో టమోటా మర్చంట్ సెల్వం దాతృత్వంలో గర్భిణీ స్త్రీలకు వెజిటబుల్ రైస్, గుడ్డు, అరటిపండ్లు లను హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ షరీనా డాక్టర్ రాజా ద్వారా పంపిణి చేశారు. హాస్పిటల్ సూపర్డెంట్ షరీనా మాట్లాడుతూ జే.వి.వి. ప్రజలను మూఢనమ్మకాలకు, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని మంచి సమాజం కోసం అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారని విద్యార్థులలో సైన్స్ పట్ల అవగాహన కార్యక్రమాలు ,10 సంవత్సరాలుగా నిరుపేదలకు అవసరమైన సేవా కార్యక్రమాలు చేయడం చాలా గొప్ప విషయమని. జే.వి.వి. సభ్యులందరినీ అభినంది స్తున్నాను . దాతగా వ్యవహరించిన సెల్వంకు అభినందనలు తెలిపారు..ఈ కార్యక్రమంలో జే.వి.వి. అధ్యక్షులు వేగూరు రాజేంద్రప్రసాద్, చెంచునారాయణ, రామమోహన్, పురుషోత్తమ రావు, నాగరాజు, ప్రభాకర్, గుర్రం విజయ్ బాబు, కటకం శ్రీను, జగదీష్, ఇబ్రహీం, ఆనంద్, సుబ్బారావు, పసల వెంకటేశ్వర్లు, శ్రీను, సాయి తదితరులు పాల్గొన్నారు.

### పట్టణంలోని పలు ప్రాంతాలలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం.



**గూడూరు రూరల్.మేజర్ న్యూస్.** గూడూరు పట్టణంలోని ముత్యాలపేట. వివేకానంద రోడ్డు .హరిజనపాలెం. కాంగ్రెస్ గెలుపు కోసం వైయస్ షర్మిల నాయకత్వం క్రింద గూడూరు నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పరిమళ వెంకటేశ్వరరావు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసాను. కాంగ్రెస్ పార్టీ కోసం సేవ చేసి. ప్రచారం చేస్తున్నాను. కాంగ్రెస్ పార్టీలో నా ప్రయాణం ఇప్పుడు ఆంధ్ర రాష్ట్ర నీరు లేక నిత్యవసర వస్తువులు ఆకాశాన్నిఅంటుతూనిరుద్యోగులు ఉద్యోగాలు లేవు పెట్రోలు డీజిలు గ్యాస్ కరెంటు చార్జీలు అడ్డు అదుపు లేకుండా విపరీతంగా పెంచుతూ పేదప్రజలుజీవించడానికి హక్కు లేకుండా విపరీతమైన రేట్లు పెంచి ప్రజల కష్టాన్ని దోచుకుంటున్నారు .పాలకులు బుద్ధి చెప్పాలని. ఈ ఎలక్షన్లో ఓటర్లందరూ ఆలోచించి తగిన సమయంలో తగిన రీతిగా నిర్ణయం తీసుకోవాలని. పిసిసి అధ్యక్షురాలు శ్రీమతి షర్మిలరెడ్డి నాయకత్వంలో ఆంధ్ర రాష్ట్రంలో కాంగ్రెస్ పూర్వైభం ఇస్తారని గూడూరులోని ప్రజలందరినీ కోరారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు..

### టెన్నికాయిట్ విజేతలకు అభినందనలు

**గూడూరు, మేజర్‌న్యూస్**టెన్నికాయిట్ పోటీలలో జిల్లా, రాష్ట్ర స్థాయిలో జరిగిన పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులను ఘనంగా సత్కరించారు. శుక్రవారం ఉదయం నెల్లూరు జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ అధ్యక్షుడు రొటేరియన్ డాక్టర్ శ్యామసుందరరావు ( మయూరి శ్యామ్ యాదవ్)ఆధ్వర్యంలో గూడూరు పట్టణంలోని మిని గురుకులంలో నెల్లురు జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ వారిచే జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు అభినందన సభ జరిగింది. కొండగుంట, సైదాపురం,విందూరు ఉన్నత పాఠశాలల జాతీయ, రాష్ట్రస్థాయి క్రీడాకారులు మరియు మిని గురుకుల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఉత్తమ క్రీడాకారులుకు నగదు, మరియు సర్టిఫికేట్ లను అధ్యక్షులు "మయూరి శ్యామ్ యాదవ్" దాతృత్వంతో అందించడం జరిగింది. ఈ సందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మండల , డివిజన్, జిల్లా స్థాయి టెన్నికాయిట్ పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరచిన క్రీడాకారులకు శిక్షణా కార్యక్రమంనిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షుడు మయూరి శ్యామ్ యాదవ్‌తోపాటు, మినీ గురుకులం హెడ్ మాస్టర్ మేరీ ప్రియతి , పైడి కోటేశ్వరరావు , పంతగిరీ . భాస్కర్, కరిముల్ల ఖాన్ ,మినీ గురుకులం పిఈటి నాగురమ్మ మరియు మినీ గురుకులం ఉపాధ్యాయునులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులను పారదర్శకంగా నిర్వహించాలి: తాసిల్దార్ కే శ్రీనివాస శర్మ.

### క్లస్టర్ స్థాయి అధికారులతో సమావేశం.

**చిట్టమూరు మేజర్ న్యూస్**ఎన్నికల విధులను అధికారులు పారదర్శకంగా నిర్వహించాలని చిట్టమూరు తహసీల్దార్ కె శ్రీనివాస్ శర్మ ఆదేశించారు.శు క్రవారం శ్రీశక్తి సమావేశం మందిరంలో మండల క్లస్టర్ స్థాయి అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. మండలంలోని ఆయా సచివాలయాల పరిధిలో బిఎల్ఓలు విధులను బాధ్యతగా నిర్వహణకు సూచనలు,సలహాలు అందజేశారు. ఆయా పంచాయతీల వివరాలు తెలుసుకుని రూట్ మ్యాప్ సిద్ధం చేశారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఈఈ ఎం మోహన్ రావు,రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ నిరంజన్ కుమార్,ఆర్ఐ మధులత, వ్యవసాయ అధికారి సుచేంద్రప్రసాద్, వీఆర్వోలు, అధికారులు పాల్గొన్నారు



# ఈ క్రాప్ నమోదు తో రైతులకు బహుళ ప్రయోజనాలు.

### జిల్లా డి ఏ ఓ సత్యవాణి.

**ముత్తుకూరు, ఫిబ్రవరి 9( మేజర్ న్యూస్)** ఈ క్రాప్ నమోదు తో రైతులకు బహుళ ప్రయోజనాలు కలుగుతాయని జిల్లా వ్యవసాయ శాఖ ఆఫీసర్ సత్యవాణి అన్నారు. శుక్రవారం మండల కేంద్రం స్థానిక అగ్రికల్చర్ ఆఫీసు నందు మండల వ్యవసాయ సలహా మండలి సమావేశాన్ని ఆ శాఖ నిర్వహించింది. ఈ సందర్భంగా రైతులతోపాటు మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పోచారెడ్డి చెంగారెడ్డి , ఎంపీపీ గండవరం సుగుణ,ఏఓ జోత్స్న రాణి , ఏ డి ఏ లు రాజ్ కుమార్, సర్పోజీ, వ్యవసాయ శాఖ సహాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో రైతులకు అనేక ప్రయోజనాలు కలుగుతున్నాయని సకాలంలో ఎరువులు అందుతున్నాయని ఆయన పేర్కొన్నారు. పంట నమోదు రైతులు చేయించుకోవాలన్నారు. అదేవిధంగా అదేవిధంగా



తాళ్లపూడి గ్రామ సచివాలయం వ్యవసాయ శాఖ సహాయకులు శ్రీనివాసులు ఇటీవల ప్రభుత్వం చే ఉత్తమ అవార్డు అందుకోగా ఆయనకు ఆత్మీయ సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు

# మన్నేటిని ఘనంగా సన్మానించిన జనసేన

**ఉదయగిరి మేజర్ న్యూస్.**మండలంలోని గంగిరెడ్డిపల్లి గ్రామంలో మన ఫౌండేషన్ అధినేత, మాజీ ఏఎంసీ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డిని శుక్రవారం కలిగిరి జనసేన పార్టీ మండల కమిటీ ఘనంగా సన్మానించింది. ఈ సం దర్భంగా జనసేన పార్టీ మండల అధ్యక్షులు బండారు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మన్నేటి తన ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు చేయడంతోపాటు ఉదయగిరి, వింజమూరు పట్టణాల్లో అన్నక్యాంటీన్లు ఏర్పాటు చేసి పేదల ఆకలి తీరుస్తున్నారన్నారు. జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెం కటరామారావు విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. రాష్ట్రంలో జనసేన, టీడీపీ ఘన విజయం సాధించి నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం తథ్యమన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధే ప్రస్తుతం కనిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కమతం శ్రీను, పొన్నం నాగేశ్వరరావు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# శాసనమండలిలో డీఎస్సీ నియామకాల గురించి మాట్లాడిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి.

**నెల్లూరు మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయలేదని కొంతమంది గౌరవ సభ్యులు మాట్లాడటం సరికాదని ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి శాసనమండలిలో వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం 95 శాతం టీచర్స్ ప్రభుత్వ పాఠశాలలో అందుబాటులో ఉన్నారని తెలిపారు .దీంతో ప్రతి పాఠశాలలో మెరుగైన విద్యా విధానాన్ని అందించగలుగుతున్నామని తెలిపారు.గత ప్రభుత్వం డీఎస్సీ 2018 లో 7 వేల 254 టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చినప్పటికీ,ఆ పోస్టులను వారు ఫిల్ చేయకపోవడంతో వైయస్సార్సీపి ప్రభుత్వం వచ్చిన తర్వాత వారందరికీ ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది అని అన్నారు.అలాగే 25 సంవత్సరాల కిందట చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వంలో డీఎస్సీ 1998 ద్వారా టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చి ఆ పోస్టులను సరిగా భర్తీ చేయక వేల మందిని అన్యాయం చేస్తే ,మనం వచ్చిన తర్వాత 98 డీఎస్సీ లోని 4072 మందిని ఉపాధ్యాయులుగా నియమించడం జరిగిందన్నారు.అలాగే 15 సంవత్సరాల క్రిందట 2008 డియస్సి నిర్వహించి.. అర్హత పొందిన వారికి ఉద్యోగాలు ఇవ్వకపోతే,మన ప్రభుత్వంలో 1900 వందల మందికి పోస్టులు కేటాయించి వాటిని భర్తీ చేయడం జరిగింది.అలానే మన ప్రభుత్వం వచ్చిన తర్వాత స్పెషల్ డిఎస్సి ద్వారా నోటిఫికేషన్ ఇచ్చి 521 టీచర్ పోస్టులను రిక్రూట్ చేసామని తెలిపారు.2022 లో 507 బ్యాక్ లాగ్ టీచర్ పోస్టులను భర్తీ చేయడం



జరిగిందని చెప్పారు.గత ప్రభుత్వం కేవలం 10400 టీచర్ పోస్టులు మాత్రమే భర్తీ చేసుంటే, మన ప్రభుత్వం ఇప్పటివరకు 14 వేలకు పైచిలుకు పోస్టులను భర్తీ చేసిందన్నారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం 6,100 పోస్టులతో నూతన డీఎస్సీ కి నోటిఫికేషన్ ఇచ్చి.. భర్తీ చేసేందుకు సిద్ధమవుతుందని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు,ఉపాధ్యాయులను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.

## 97.7 శాతం మంది విద్యార్థులకు మాత్రల పంపిణీ



**ఉదయగిరి మేజర్ న్యూస్ :** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా శుక్రవారం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థులు, చిన్నారులకు 97.7 శాతం మందికి అల్బెండజోల్ మాత్రలను మింగించినట్లు మండల వైద్యాధికారిణి ఎం.శివకల్పన పేర్కొన్నారు. పట్టణంలోని బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించి మధ్యాహ్న భోజనం అనంతరం మాత్రలను మిం గించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు భోజనానికి ముందు, అనంతరం చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో-2 తోట శ్రీనివాసులు, హెచ్ఈ కె.వెంకటసుబ్బయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డయల్ యువర్ డీఎం ప్రోగ్రాం

**ఉదయగిరి, మేజర్ న్యూస్.**ఉదయగిరి ఆర్టీసీ డిపోలో ఈనెల 12వ తేదీన డయల్ యువర్ డీఎం ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ శ్రీనివాసులు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. డిపో పరిధిలోని అన్ని మండలాల ప్రయాణికులు తమ సలహాలు, సూచనలను ఉదయం 11 నుంచి 12 గంటలలోపు 9959225095 అనే నెంబర్కు తెలియజేయాలని ఆయన కోరారు.

## పోలింగ్ కేంద్రాల్లో సమస్యలు గుర్తించాలి

### తహశీల్దార్ నాగరాజారావు



**కోట,మేజర్ న్యూస్** సెక్టార్ అధికారులు, బి ఎల్ వో లు వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలను తొలుత పరిశీలించి సమస్యలు గుర్తించాలని తహశీల్దార్ నాగరాజారావు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శు క్రవారం మండలంలోని 4 సెక్టార్లు 52 పోలింగ్ కేంద్రాల్లో సెక్టార్ అధికారులు, బి ఎల్ వో లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ పూర్తి స్థాయి అవగాహనతో సమర్థంగా ఎన్నికలను నిర్వహించడానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ అధికారులు, బి ఎల్ వో లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ...

**పొదలకూరు మేజర్ న్యూస్..** మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, పాఠశాలల, కళాశాలల విద్యార్థులకు శుక్రవారం డి వార్మింగ్ డే సందర్భంగా మండల వైద్య ఆరోగ్యశాఖాధికారులు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. పొదలకూరు పట్టణంలోని డిఎన్ఆర్ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థిని లచే ఈ మాత్రలను మింగించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ నులిపురుగులు పిల్లల్లో శారీరక మానసిక ఎదుగుదలను నిరోధిస్తాయని పేర్కొన్నారు. అలాగే పోషకాహార లోపం, ఆకలి మందగించడం, కడుపునొప్పి, శక్తిహీనత వంటి సమస్యలు వస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పొదలకూరు డాక్టర్లు కిరణ్ రిషిత, శ్రీ కావ్య, ఆరోగ్య సహాయకులు ఎం రాధాకుమారి, ఎంఎల్ హెచ్ పీ సుమాంజలి తదితరులు పాల్గొన్నారు.

# పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంకి నిధులు విడుదల చేయండి

## ఢిల్లీలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చైర్మన్ తో భేటీ అయిన తిరుపతి ఎంపీ గురుమూర్తి



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్**తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి నేడు ఢిల్లీలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చైర్మన్ తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తిరుపతి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం మాత్రమే రాష్ట్రంలో ఏకైక మహిళా విశ్వవిద్యాలయం అని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయానికి 12వ ప్రణాళిక కింద యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ విడుదల చేయాల్సిన గ్రాంట్ మొత్తం.రూ.1,50,53,098 ఇంత వరకు విడుదల చేయలేదని ఆయన దృష్టికి తీసుకెళ్లారు.ఆంధ్రప్రదేశ్లో నాలుగు వ్యవసాయ విశ్వవిద్యాలయాలు ఉన్నాయని శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ విశ్వవిద్యాలయం, తిరుపతి, ఆచార్య రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, గుంటూరు, డా.వైఎస్సార్ హార్టికల్చరల్ విశ్వవిద్యాలయం, వెంకటరామన్న గూడెం మరియు ఏపి ఫిషరీస్ విశ్వవిద్యాలయం,నర్సాపురం ఈ విశ్వవిద్యాలయాలు సవరించిన యుజిసి పేస్కేల్స్ 2016 ను అమలు చేశాయని 1-1-2016 నుండి 31-3-2019 వరకు ఉన్న బకాయిలు చెల్లించాల్సి ఉందని ఇందులో కేంద్ర ఆర్థిక శాఖ 50% వాటాను, న్యూఢిల్లీలోని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ద్వారా ఈ విశ్వవిద్యాలయాలకు విడుదల చేయాల్సి ఉందని వివరించారు. అయితే ఆంధ్రప్రదేశ్ లోని ఇతర సంప్రదాయ విశ్వవిద్యాలయాల కోసం మంజూరు చేయవలసిన నిధులను కేంద్ర మానవ వనరుల మంత్రిత్వ శాఖ విడుదల చేసినట్టు ఆయనకీ తెలియజేశారు.శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ, తిరుపతిని సెక్షన్ 12బి కింద యూజీసీ గుర్తించి, తదనుగుణంగా ఉత్తర్వులు జారీ చేసింది. కానీ యుజిసి వెబ్సైట్లో సెక్షన్ 12బి జాబితా చేయబడిన విశ్వవిద్యాలయాల క్రింద ప్రదర్శించబడలేదని దానిని సరిదిద్దమని కోరారు. అలాగే ఆచార్య ఎన్జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం హైదరాబాద్లో ఉన్నప్పుడు సెక్షన్ 12బి కింద జాబితా చేయబడిందని కానీ రాష్ట్ర విభజన కారణంగా విశ్వవిద్యాలయం గుంటూరుకు మారిందని వెబ్సైట్లో అది గుంటూరు చిరునామాతో పొందుపరచాలని అభ్యర్థించారు. ఈ సమస్యలను సావధానంగా విన్న యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చైర్మన్ ప్రొ.మామిడాల జగదీష్ కుమార్ సానుకూలంగా స్పందించారని త్వరలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకొంటామని తెలియజేసారని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి తెలియజేశారు.

# మూడు ప్రశ్నలకు మంత్రికాకాణి సమాధానం చెప్పాలి.



## మాజీ మంత్రి సోమిరెడ్డి డిమాండ్.

**ముత్తుకూరు ఫిబ్రవరి 9( మేజర్ న్యూస్)** తానుఅడిగే మూడు ప్రశ్నలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సూటిగా సమాధానం చెప్పాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సవాల్ చేశారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ముత్తుకూరు గ్రామపంచాయతీ నందు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. స్థానిక పార్టీ నాయకులు కార్యక్రమం ఏర్పాట్లు పర్యవేక్షణ చేశారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర, మండల పార్టీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, జనరల్ సెక్రటరీ నీలం మల్లికార్జున యాదవ్ , తెలుగు యువత అధ్యక్షులు ముని రెడ్డి, పట్టణ అధ్యక్షులు బోలిగర్ల శ్రీనివాస్ యాదవ్, మత్స్యకార కమిటీ విభాగం అధ్యక్షులు అక్కయ్య గారి ఏడుకొండలు, మైనార్టీ నాయకులు షేక్ అబ్దుల్ షఫీ ఉల్లా , షేక్ అలీముత్తు , సీనియర్ నాయకులు పల్లం రెడ్డి శ్రీధర్ రెడ్డి, వై కోదండ రామయ్య, టి ఎన్ టి యు సి అధ్యక్షులు శంకర్, స్థానికులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సోమిరెడ్డి మీడియాతో మాట్లాడారు. కృష్ణపట్నం పోర్టు కంటైనర్ టెర్మినల్ అడ్డుకునే విషయంలో రాష్ట్ర మంత్రి కాకాణి కేంద్రమంత్రికి లేఖ రాసి ఉంటే మీడియా సమక్షంలో చూపించాలని కోరారు. అదేవిధంగా వచ్చిన ఎనిమిదో తేదీ నాటికి పోర్టులోకి ఎనిమిది వెజల్స్ వచ్చే విధంగా మంత్రి చూస్తామని చెప్పడం మంచిదే అయినప్పటికీ కచ్చితంగా చేసి చూపించాలన్నారు. ఏపీ మారిటోరియం బోర్డు వద్ద లైసెన్సు రద్దు చేయించాలని మాజీ మంత్రి డిమాండ్ చేశారు. ఈ మూడు ప్రశ్నలకు తాను కట్టుబడి ఉన్నట్లు మాజీ మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పీవీకి భారతరత్న ఇవ్వడం తెలుగువారికి గర్వకారణం.- షేక్. అబ్దుల్ అజీజ్ నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు.



**నెల్లూరు మేజర్ న్యూస్:**మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు కు భారతరత్న ఇవ్వడం తెలుగువారందరికీ గర్వకారణమని నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. పీవీ కు భారతరత్న రావడం పట్ల అజీజ్ హర్షం వ్యక్తం చేసి కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ ఆలస్యంగా ప్రకటించినా సంతోషంగా ఉందని, పీవీ సంస్కరణలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని అన్నారు. ప్రజల క్షేమమే పీవీ జీవితంగా భావించారని, దేశంలో సంస్కరణలకు ఆద్యుడు ఆయన అని కొనియాడారు. పీవీకి భారతరత్న రావడంతో తెలుగువారందరూ సంతోషిస్తున్నారని తెలిపారు.

# రైతులకు అండగా ఉంటా హామీ ఇచ్చిన ఎమ్మెల్యే రామిరెడ్డి.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో శుక్రవారం కావలి పట్టణము మరియు గ్రామీణ ప్రాంతాల రైతులు కావలి కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని కలిసి కావలి చెరువు నుండి 2వ కాలువ ద్వారా నీటిని సమృద్ధిగా వచ్చే విధంగా రైతులకు సహకరించాలని కోరారు. తక్షణమే ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కావలి మరియు గ్రామీణ ప్రాంతాల రైతులతో కలిసి చెరువు వద్దకు చేరుకొని రెండవ కాలువను పరిశీలించారు. రెండవ కాలువ ద్వారా నీటిని సమృద్ధిగా పోయేందుకు ఒక వారం రోజుల్లో తన సొంత నిధులతో పూర్తి చేస్తానని రైతులకు హామీ ఇవ్వడం జరిగింది. రైతులకు అండగా ఉంటానని తెలిపారు. అనంతరం రైతులు సంతోషం వ్యక్తం చేసి ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# మన్నవ రవిచంద్ర ఆధ్వర్యంలో 26వ వార్డులో సమీక్ష సమావేశం.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో శుక్రవారం క్లస్టర్ నాలుగు ఇంచార్జ్ మనవ రవిచంద్ర ఆధ్వర్యంలో 26వ వార్డు ఇంచార్జ్ మరియు సీనియర్ నాయకులు రాజా, మహేష్, కేశవ, మల్లికార్జున మరియు జనసేన నాయకులు జానీ, షమ్మీ, మాధవ, జిలానీలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి నెల్లూరు పార్లమెంటు కార్యదర్శి మంచాల ప్రసాద్ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా క్లస్టర్ ఇంచార్జి మన రవిచంద్ర బాబు షూరిటీ- భవిష్యత్ గ్యారెంటీ మరియు వార్డు సమస్యలపై మరియు ఓటరు వెరిఫికేషన్ మీద కార్యకర్తలకు నాయకులకు తగు సూచనలు సలహాలు చేశారు. వార్డులో తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజార్టీ తీసుకురావాలని ఆయన వారికి పిలుపునిచ్చారు. అనంతరం కార్యకర్తలకు తాను అండగా భరోసా కల్పించారు.

# మీరు నన్ను ఆశీర్వదించండి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో నడిపిస్తా. కావ్య.



**కావలి మేజర్ న్యూస్:** కావలి నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రముఖ పారిశ్రామికవేత్త కావ్య కృష్ణారెడ్డి మీద రోజు రోజుకి ప్రజలు చూపుతున్న ప్రేమ అభిమానం అనంతం మీ బిడ్డగా ఆశీర్వదించండి అండగా నిలవండి అభివృద్ధి అంటే ఏమిటో కావలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కావ్య కృష్ణారెడ్డి గురువారం పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుంచి తనను కలిసి అభినందించేందుకు వచ్చిన వందలాదిమంది ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ముందుగా వారు అభిమానంతో తెచ్చిన 10 కేజీల కేక్ ను కట్ చేశారు వారికి పంచి పెట్టడం జరిగింది. అనంతరం కావ్య మాట్లాడుతూ, కావలి నియోజకవర్గంలో పరిస్థితులను ప్రస్తావిస్తూ తాను ఎమ్మెల్యేగా ఎన్నిక కాగానే కావలి నియోజకవర్గం కనకపట్నం గా అన్ని విషయాల్లో తీర్చిదిద్దుతామని పరిష్కారం మార్గాలను కూడా చూపుతామని వారు అడిగిన ప్రశ్నలకు సమాధానం తెలుపుతూ మాట్లాడారు.